క్లుప్తంగా

మువ్వాకు సన్మానం


విజయ్‌బాబును సన్మానిస్తున్న నాయకులు

సత్తుపల్లిరూరల్: టీఎస్‌డబ్ల్యూ ఐడీసీ చైర్మన్‌గా నియమితులైన మువ్వా విజయబాబును ఆదివారం కాంగ్రెస్ నాయకులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో దొడ్డా రాజేంద్ర ప్రసాద్(అమ్ములు), కిషోర్, కాసిని వెంకటేశ్వరరావు, సాంబ, చెన్నకేశవరావు, సాయి, సత్యబాబు తదితరులు ఉన్నారు.
కల్లూరు: టీఎస్‌ఈడబ్ల్యుఐడీసీ చైర్మెన్ మువ్వా విజయ్‌బాబు మండలం లింగాల గ్రామానికి చెందిన నాయకులు కలిసి సన్మానించారు. కార్యక్రమంలో మట్టూరి జనార్ధన్, మట్టూరి శ్రీను, మద్దినేని లోకేశ్వరరావు, సాయి, దేవరపల్లి వెంకటేశ్వరరావు, ప్రసాద్, సాయి, మురళి, రామారావు, గోపయ్య ఉన్నారు.

విగ్రహాల ఆవిష్కరణ


నివాళులర్పిస్తున్న రాయల నాగేశ్వరరావు

ముదిగొండ: ముదిగొండకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులు రావులపాటి సత్యనారాయణరావు, హైమావతి విగ్రహాలను వారి కుమారులు, కుటుంబ సభ్యులు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న కొండయ్య

మధిర: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సామాజిక సేవకులు లంకా కొండయ్య కోరారు. ఆదివారం టీవీఎం పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొంతమంది యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.

ఆలయ వార్షికోత్సవం

వేంసూరు: మండల పరిధిలోని భరణిపాడులో ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ ఆరో వార్షికోత్సవ వేడుకలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నిత్యావసర సరుకుల పంపిణీ


సరుకులు పంపిణీ చేస్తున్న క్లబ్ సభ్యులు

తల్లాడ: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. వేమిరెడ్డి వెంకటనారాయణరెడ్డి, నాగపద్మ వివాహ దినోత్సవం సందర్భంగా నిరుపేద వృద్ధ మహిళలకు నిత్యావసర సరుకులైన బియ్యం, వివిధ రకాల వస్తువులను పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వేమిరెడ్డి వెంకట్‌నారాయణరెడ్డి, కర్నాటి లక్ష్మారెడ్డి, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, బెల్లంకొండ ఆంజనేయులు, యాచవరపు వెంకట్‌రెడ్డి, కటికి వెంకటేశ్వర్లు, వేమిరెడ్డి సీతారామిరెడ్డి, గుర్రాల రామబ్రహ్మారెడ్డి, వీరనరసింహారెడ్డి పాల్గొన్నారు.

కిరణ్ సేవలు మరువలేనివి

తల్లాడ: కార్మికుల కోసం తెలంగాణా ఆటో వర్కర్స్ యూనియర్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కిరణ్ చేసిన సేవలు మరువలేనివనీ తెలగాణ ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్‌కె.లాల్‌మియా అన్నారు. తల్లాడలో కిరణ్ సంస్మరణ సభ ఆదివారం ఐఎఫ్‌టీయు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.శ్రీనువాసరావు, రవి, నాగ, బాల, రామారావు, సుధాకర్, ఖాజామియా, సతీష్, నరసింహారావు, గోపి, ఉపేందర్ పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు


వైరా: ఉపదేశం చేస్తున్న ఫాదర్లు..


తల్లాడ: ప్రార్థనలో పాల్గొన్న క్రైస్తవులు, ఫాదర్లు


ఎర్రుపాలెం: బనిగండ్లపాడులో..


సత్తుపల్లిటౌన్: ద్వారకాపురి కాలనీ చర్చిలో..


సత్తుపల్లిరూరల్: ఎన్టీఆర్‌నగర్ చర్చిలో..

వైరా: క్రీస్తు పునరుత్థాన దినోత్సవాన్ని పురస్కరించుకుని క్రైస్తవులు ఆదివారం జరుపుకునే ఈస్టర్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైరా, శాంతినగర్, రెబ్బవరం ఆర్‌సీఎం చర్చిలలో ఈస్టర్ జాగరణ దివ్యబలి పూజలను ఆయా చర్చి ఫాదర్లు నిర్వహించారు. ఫాదర్ అరుళ్ ప్రకాశం, ఫాదర్ జ్యాన్నేసు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.
సత్తుపల్లిటౌన్/సత్తుపల్లిరూరల్: ఈస్టర్ పర్వదినాన్ని స్థానిక ఎన్టీఆర్‌నగర్ చర్చిలో ఎస్‌సీసీ రాష్ట్ర అధ్యక్షుడు అలవాల కరుణాకర్, లక్ష్మి దంపతులు వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ద్వారకాపురి కాలనీ చర్చిలో నిరుపేదలకు పాస్టర్ బేతంపూడి వరప్రసాద్ నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.
ఎర్రుపాలెం: మండలంలోని అన్ని గ్రామాల్లోని చర్చిల్లో ఈస్టర్ పర్వదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీ చర్చిలో సంఘస్తులకు కాంగ్రెస్ నాయకులు మల్లెల లక్ష్మణరావు స్వీట్లు పంపిణీ చేసి, చర్చి పునర్నిర్మాణం నిమిత్తం రూ. లక్ష వితరణ చేశారు. వెంకటాపురంలో మేకల రమేష్ సామూహిక విందు ఏర్పాటు చేశారు. ఫాదర్లు ఆంథోని, ఐజాక్, చిట్టిబాబు, సైమన్, ఎలీషా, జయరాజు పాల్గొన్నారు.
తల్లాడ: మండలకేంద్రంలోని లూర్దుమాతా చర్చిలో ఫాదర్ అజయ్ జోష్ ఆధ్వర్యంలో దివ్య బలిపూజ నిర్వహించారు. అర్ధరాత్రి నుంచి ప్రార్థనలు ప్రారంభమై తెల్లవారు జాము వరకు జరిగాయి.
మధిరరూరల్: ఏసుక్రీస్తు మార్గాన్ని అనుసరించాలని బయ్యారం ఆర్‌సీఎం చర్చి ఫాదర్ ప్రేమ్‌సాగర్ కోరారు. మండలంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.


మధిరరూరల్: బోధనలు చేస్తున్న పాస్టర్..


చింతకానిలో..


వైరారూరల్: గరికపాడు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

మహిళా విద్య ప్రాముఖ్యతపై అవగాహన


నాటకాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

వైరారూరల్: మండలంలోని వల్లాపురం గ్రామంలో మహిళా విద్య ప్రాముఖ్యతపై ఆదివారం అశ్వారావుపేట కళాశాల విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా నాటకం చేసి మహిళ విద్యా ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినులు కృపాలిని, సంజనా, తేజశ్విని, సింధుజా, ఆదర్శ రైతు తుమ్మల రాణాప్రతాప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మతతత్వ శక్తులను ఓడించాలి

వైరా: బీజేపీ ఆర్ఎస్ఎస్‌లు ఓట్ల కోసం శ్రీ రాముడిని లక్ష్యంగా చేసుకుని ప్రచారం చేస్తున్నారని అటువంటి మతతత్వ పార్టీని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ నాయకుడు సీవై పుల్లయ్య పిలుపునిచ్చారు. ఆదివారం వైరా విక్రమ్ భవన్‌లో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలోని మైనార్టీలు, ఆదివాసీలను దేశం నుంచి కొళ్లగొట్టడానికి ఎన్ఆర్‌సీ, సీఏఏ వంటి వాటిని బీజేపీ ప్రభుత్వం ఉపయోగిస్తుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు కంకణాల అర్జునరావు, తాళ్లశ్రీను, మేడి కొండలరావు, పూర్ణకంటి సైదుబాబు, కన్నెగంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పుల్లయ్య

ధన్వంతరి ఇష్ట యజ్ఞం

సత్తుపల్లిటౌన్: శ్రీ రామాయణ సప్తాహ కార్యక్రమంలో భాగంగా ఆదివారం సత్తుపల్లిలో ప్రముఖ ప్రవచనకర్త నల్లాన్‌చక్రవర్తుల రామకృష్ణమాచార్య ఆధ్వర్యాన శ్రీ ధన్వంతరి ఇష్టయజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణమాచార్య మాట్లాడుతూ... శారీరక, మానసిక రుగ్మతలు తొలగి ఆరోగ్యం, ఆయుష్షు పెరిగేందుకు ఈ యజ్ఞం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీహెచ్ సీతారామానుజాచార్యులు, వేణుగోపాలాచార్యులు, జనార్ధనాచార్యులు, రామలక్ష్మణులు, బాల లీలాకృష్ణ, మందపాటి కేశవరెడ్డి, నాగారపు సుబ్బారావు, వెంకటేశ్వరరావు, శంకర్‌రావు, చైతన్య పాల్గొన్నారు.


పూజలో పాల్గొన్న భక్తులు

తెలుగుబుక్ ఆఫ్ రికార్డ్స్‌లో విద్యార్థులకు స్థానం


రికార్డ్స్‌లో స్థానం సాధించిన విద్యార్థులు

సత్తుపల్లిటౌన్: నిత్య జీవితంలో మనకు తెలిసిన అనేక సాధారణ అంశాల వెనుక గల విజ్ఞాన విషయాలపై సత్తుపల్లి విశ్వశాంతి విద్యాలయం విద్యార్థులు వినూత్న విశ్లేషణతో తెలుగుబుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించారు. ఆదివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో 62 మంది విషయాలను వివరిస్తూ వాటి వెనుక ఉన్న సైన్స్ కారణాలను విశ్లేషణ చేస్తూ అంశాలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు. సంస్థ ప్రతినిధులు బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు ప్రసాద్, వేషుకుమార్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. 15వ బెటాలియన్ కమాండెంట్ వెంకటరాములు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అనంతరం సంస్థ తరఫున తెలుగుబుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రశంసాపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి నాగేశ్వరరావు, లక్కినేని ప్రసాద్, అంబేద్కర్, బి.మధుసూదన్‌రాజు, సత్యనారాయణ, ఆర్.శ్రీను పాల్గొన్నారు.

అదనపు డీసీపీ పూజలు


అదనపు డీసీపీ దంపతులను సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

వైరారూరల్: మండలంలోని గొల్లపూడి సమీపంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని అడిషినల్ డీసీపీ ఏ.నరేష్‌కుమార్ ఆదివారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏఎస్పీ దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు స్వామి శేషవస్త్రం, జ్ఞాపిక అందజేశారు. ఎస్సై ఏ.వంశీకృష్ణ భాగ్యరాజ్, జేవీ.సూర్యప్రకాష్, పసుపులేటి సీతారాములు, మిట్టపల్లి సతీష్, షేక్ సైదా, గాజుల శ్రీను, మద్దిరాల నర్సింహారావు, పసుపులేటి వెంకయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు 'నవోదయ'లో సీట్లు

కల్లూరు: జవహర్ నవోదయ విద్యాలయంలో 6 వ తరగతి ప్రవేశ పరీక్షా ఫలితాల్లో కల్లూరు ప్రతిభ విద్యాలయం విద్యార్థులు రెండు సీట్లు సాధించారు. ఇంగ్లీష్ మీడియం చదువుతున్న బానోత్ సుశాంత్ నాయక్, భూక్య చరిష్మికలు సీట్లు సాధించారు. సీట్లు సాధించిన విద్యార్థులను యాజమాన్యం లక్కినేని రఘు, లక్కినేని ప్రసాద్, ఉపాధ్యాయులు అభినందించారు.

బొగ్గు ఉత్పత్తి, రవాణాలో ముందంజ


ఆర్‌సీహెచ్‌పీలో రైలు మార్గం ద్వారా బొగ్గు రవాణా జరుగుతున్న దృశ్యం

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి పరిధిలో కొత్తగూడెం ఏరియా బొగ్గు ఉత్పత్తిలో దూసుకెళ్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2023–24)లో లక్ష్యాన్ని మించి బొగ్గు వెలికితీయగా వచ్చే ఆర్థిక సంవత్సరం లక్ష్యాన్ని మరింత పెంచారు. సింగరేణి వ్యాప్తంగా వచ్చే ఆర్థిక సంవత్సరం(2024–25)లో 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇందులో కొత్తగూడెం ఏరియాకు 148.50 లక్షల టన్నులు కేటాయించారు. ఈ మేరకు జేవీఆర్‌ఓసీ–2కు 111 లక్షల టన్నులు, కిష్టారం ఓసీకి 24 లక్షల టన్నులతో పాటు త్వరలో అనుమతి రానున్న వీకే–7 ఓసీకి 10 లక్షల టన్నులు, పీవీకె–5 ఇంక్‌లైన్ గనికి 3.50 లక్షల టన్నుల లక్ష్యాన్ని కేటాయించింది.

129.5 లక్షల టన్నులకు 138 లక్షల టన్నుల ఉత్పత్తి కొత్తగూడెం ఏరియాకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023–24)లో 129.50 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించగా 138 లక్షల టన్నుల ఉత్పత్తితో సంస్థ వ్యాప్తంగా అగ్రస్థానంలో నిలిచింది. ఏరియా ఏర్పాటైన సుమారు 80 ఏళ్ల చరిత్రలో ఇంత మొత్తాన్ని సాధించిన దాఖలాలు ఎన్నడూ లేవు. ఇక 2022–23తో పోలిస్తే మరో రెండు లక్షల టన్నులు అధికంగా ఉత్పత్తి చేయడం విశేషం. ఏరియాలో జీకేఓసీ, వీకే–7ఓసీల్లో ఉత్పత్తి రాకున్నా లక్ష్యాన్ని సాధించింది. అలాగే, ఈ ఆర్థిక సంవత్సరం 3,114 రేక్‌ల బొగ్గును రవాణా చేసి రికార్డ్ సృష్టించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బొగ్గు రవాణాను పరిశీలిస్తే ఏప్రిల్ 2023లో 289 రేక్‌లు, మే నెలలో 274, జూన్, జూలైలో 256 రేక్‌ల చొప్పున, ఆగస్టు, సెప్టెంబర్‌లో 257 రేక్‌ల చొప్పున, అక్టోబర్‌లో 233, నవంబర్‌లో 240, డిసెంబర్‌లో 269, 2024 జనవరిలో 268, ఫిబ్రవరిలో 250, మార్చిలో 256 రేక్‌ల బొగ్గును రవాణా చేయడం విశేషం.

వరికి బోనస్ అందించాలి


మాట్లాడుతున్న బొంతు రాంబాబు

వైరా: వరి ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్ ఈ యాసంగి సీజన్ నుంచే రైతులకు అందించాలని, రైతుబంధుపై అఖిల పక్ష సమావేశం నిర్వహించి ఎలాంటి మినహాయింపు లేకుండా వందశాతం రైతుల ఖాతాల్లో వేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం వైరాలో నిర్వహించిన స్టడీ సర్కిల్‌లో ఆయన మాట్లాడారు. ధరణి సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి అధికారులు పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ బొంతు సమత, నాయకుల తోట నాగేశ్వరరావు, పారుపల్లి కృష్ణారావు, నారికొండ అమరేంద్ర, వడ్లమూడి మధు, పుప్పాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఓఈ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ


అభిషేక్

కల్లూరు: సాంఘిక సంక్షేమ గురుకులం ఆధ్వర్యంలో నిర్వహించిన సీఓఈ కళాశాలల్లో ప్రవేశానికి సెకండ్ స్క్రీనింగ్ టెస్ట్‌లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల కల్లూరుకు చెందిన ఆరుగురు విద్యార్థులు సీట్లు కైవసం చేసుకున్నారు. హైదరాబాద్ గౌలిదొడ్డి కళాశాలలో జయసింధూర, మంజుల, సుకన్య, నవ్యశ్రీ, అఖిల, మహేంద్రహిల్స్ కళాశాలలో నిఖితలు సీట్లు సాధించారు. సీట్లు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ కె.శ్రీలత అభినందించారు.
మధిర: మండల పరిధిలోని చిలుకూరు గ్రామానికి చెందిన విద్యార్థి కుక్కల అభిషేక్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచినట్లు ప్రధానోపాధ్యాయుడు వూట్ల శంకర్‌రావు ఆదివారం విలేకరులకు తెలిపారు. ప్రతిభ కనబరిచిన అభిషేక్ ప్రధానోపాధ్యాయులు ఊట్ల శంకరరావు, ఉపాధ్యాయులు వి.రాధాకృష్ణ, సుధాకర్, భూలక్ష్మి, కళావతి, శ్రీనివాస్, రవికిరణ్, మాజీ సర్పంచ్ నిడమానూరు సంధ్య తదితరులు అభినందించారు.
మధిర పట్టణంలోని సెయింట్ ఫ్రాన్సిస్ హైస్కూల్ (ఎస్ఎఫ్ఎస్)లో చదువుతున్న బొల్లెద్దు రిషి సీఓఈ పరీక్షలో ఉత్తమ ప్రతిభను చాటాడు. దీంతో గౌలిదొడ్డి గురుకుల కళాశాలలో సీటు సాధించాడు. ప్రతిభ కనబరిచిన రిషిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

కాలినడకన భద్రాద్రికి..


భద్రాచలం వెళ్తున్న భక్తులు

కల్లూరురూరల్: మండలంలోని పేరువంచ గ్రామానికి చెందిన రామభక్తులు కాలినడకన ఆదివారం భద్రాచలానికి బయలుదేరారు. కాంగ్రెస్ నాయకుడు జోనబోయిన గోపాలరావు భక్తులకు అరటి పండ్లు, మజ్జిగ ప్యాకెట్లు అందచేశారు. నాయకులు పసుమర్తి చంద్రరావు, మధుసూదన్‌రెడ్డి, గాదె కిరణ్, పగడాల నరేష్, యాన శ్రీకాంత్, నోటి కృష్ణారెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం

మధిర: సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా జాయాకర్ అన్నారు. మిలీనియం తెలుగు బాప్టిస్ట్ చర్చిలో మొండితోక ప్రేమానందం, సరోజనమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు జయాకర్ సహకారంతో నిర్మించిన ప్రహరీని ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పవిత్ర ఈస్టర్ పండగ రోజు చర్చిలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫీల్డ్ లీగల్ అడ్వైజర్ సుధీర్, ప్రాపర్టీ కస్టడియన్ రేజిన్, చర్చి పాస్టర్ అజయ్ కుమార్, ప్రెసిడెంట్ గద్దల స్వామి, సెక్రటరీ గద్దల రజినికాంత్, పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక సమ్మేళనం


సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లిలోని శ్రీ రామచంద్ర మిషన్‌లో పట్టణంలోని అన్ని ధార్మిక సంస్థలు, మతాలకు సంబంధించిన ప్రతినిధులతో ఆదివారం ఆధ్యాత్మిక సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ అప్పారావు, శ్రీనివాసరావు, బీకే రాధిక, మూర్తి, కూసంపూడి శ్రీను, పురుషోత్తం, ముఖం హుస్సేన్, పి.రవికిరణ్, పసుమర్తి గోపాలరావు, వేణుగోపాల్‌రెడ్డి, రమేష్, పరశురామిరెడ్డి, రమణ, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

అడ్డగోలు తవ్వకాలతో ఆగం..

- మట్టి తరలింపుతో ధ్వంసమైన రావికంపాడు చెరువు
- పొలాల పేరుతో ప్లాట్లకు గ్రావెల్..


గ్రావెల్ కోసం తవ్విన రావికంపాడు చెరువు

కల్లూరురూరల్: మండలంలోని చెన్నూరు, రావికంపాడులో గల చెరువు మట్టిని పొలాలకు తరలిస్తున్నామనే పేరుతో అడ్డగోలు తవ్వకాలు చేపట్టడంతో చెరువు ధ్వంసమైంది. చెరువులోని సారవంతమైన నల్లమట్టిని పొలాలకు తరలించేందుకు జల వనరుల శాఖ అనుమతిస్తుంది. ఈ మేరకు సర్వే నంబరు, పాస్ పుస్తకం జిరాక్స్‌లను దరఖాస్తు చేసి అనుమతి పొందాల్సి ఉంటుంది. ఈ అవకాశాన్ని అదునుగా తీసుకొని నల్లమట్టికి బదులు ఎర్రటి గ్రావెల్‌ను తవ్వి ఇళ్ల స్థలాల ప్లాట్లకు తరలించారు. చెరువు నుంచి సుమారు 1,000 ట్రిప్పులకు పైగా మట్టిని అధికార పార్టీకి చెందిన నాయకుడు అక్రమంగా తరలించారని ఆరోపణలు వస్తున్నాయి. ఎర్రటి గ్రావెల్ కోసం చెరువును అడ్డగోలుగా ఒక పద్ధతి లేకుండా తవ్వి చెరువు ఉనికి లేకుండా చేస్తున్నారని ఆయకట్టు రైతులు వాపోతున్నారు.

జోరుగా మట్టి వ్యాపారం..

చెరువులో సారవంతమైన నల్లమట్టిని పంట పొలాలకు తరలించే పేరుతో కొంతమంది అక్రమ మట్టి వ్యాపారులు యంత్రాలతో చెరువులను తవ్వి మట్టితో వ్యాపారం చేస్తున్నారు. ఒక ట్రాక్టర్ ట్రిప్పు గ్రావెల్ రూ.800 నుంచి రూ.1,000ల వరకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. అక్రమ మట్టి వ్యాపారంపై అధికారులు వెంటనే విచారణ చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా చెరువులు మట్టి తవ్వకాలపై తగిన నిఘా పెంచాలని, అవసరం ఉన్న రైతులకే చెరువుల్లోని మట్టిని తవేందుకు నిబంధనల మేరకు అనుమతి ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.